# నవభూమి

www.navabhoomi.in

5 విజయవాడ
శుక్రవారం
22 । ఆగస్టు । 2025


## ఒకే దేశం ఒకే ఎన్నికపై లోక్ సభ స్పీకర్‌కు నివేదిక ఇచ్చిన బిసాతి భరత్



**అనంతపురం ఆగస్టు 21 నవభూమి:** అనంతపురం జిల్లా కు చెందిన యువకుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్ , న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ను కలిశారు. ఈ సమావేశం లో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే ఎన్నికల సంస్కరణ పై చర్చించారు. సంవిధాన్ సపోర్ట్ గ్రూప్‌లో భరత్ కీలక సభ్యుడిగా ఉంటూ దేశవ్యాప్తంగా యువ ప్రతిభావంతులచే ఏర్పాటు చేయబడింది దీని ద్వారా భారత ఎన్నికల వ్యవస్థలోఎన్నికల సంస్కరణలను ప్రోత్సహించడమే దీని యొక్క ప్రధాన లక్ష్యం. ఈ బృందంలో జాతీయ యువజన అవార్డు గ్రహీతలు, ఎన్‌ఎస్‌ఎస్ అవార్డు గ్రహీతలు అవార్డు గ్రహీతలు అయిన శివ కుమార్, మధిష్ పరీఖ్, సిమర్‌దీప్ సియాల్, రోహిత్, పల్లబ్ బిస్వాస్, నిహారిక, శ్రుస్తి మంటు కుమార్ పాల్గొని. లోక్‌సభ స్పీకర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు, ఇందులో బాగంగా దేశ వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ అభిప్రాయాన్ని దేశ యువత తరఫున ఉద్ఘాటించారు. సంవిధాన్ సపోర్ట్ గ్రూప్ ద్వారా 320 మందికి పైగా పార్లమెంట్ సభ్యులతో సమావేశమై వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకొని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత నుంచి సంతకాల సేకరణ చేపట్టి 2000 మందికి పైగా యువతీ యువకులు పాల్గొని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష, చేసి పార్లమెంట్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు అలాగే జాతీయ అవార్డు గ్రహీతలుగా 112 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాలు కూడా సమర్పించారు. ఈ సమావేశంలో బిసాతి భరత్ వన్ నేషన్ వన్ ఎలెక్షన్ ద్వారా పాలనా స్థిరత, ఎన్నికల ఖర్చుల నియంత్రణ, నల్లధనం, మత్తుపదార్థాల దుర్వినియోగం తగ్గింపు, ప్రజలలో ఓటింగ్ ఆసక్తి తగ్గించవచ్చని వివరించారు. దీని వల్ల పరిపాలనా సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీనిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా యువత చూపిన నిబద్ధతను అభినందించి, దేశ రాజ్యాంగ విలువల పరిరక్షణలో వారి పాత్రను ప్రశంసించారు.

## అస్మిత్ ఖేల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఏఆర్‌డిజికె విద్యార్థులు ప్రతిభ



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** ఏలూరు స్థానిక ఆదివారపు పేట ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల 17వ తేదీ న విజయనగరం జిల్లా కొండవెలగాడ నందు జరిగిన అస్మిత్ ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ క్రీడా పోటీలకు ఎం.పావని 44 కేజీల విభాగంలో బంగారు పతకం,ఎం. దీక్షిత 44 కేజీల విభాగంలో రజత పతకం,సి హెచ్.కీర్తన 58 కేజీల విభాగంలో రజత పతకం,కె. భార్గవి 58 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కాంతి జయ కుమార్ తెలియజేశారు. పథకాలు సాధించిన ఈ విద్యార్థులందరూ ఈనెల 23వ తేదీన విశాఖపట్నం నందు జరుగు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తోట శ్రీనివాస్ కుమార్,అబ్బ దాసరి జోజి బాబు తెలియజేశారు. ఎంపికైన ఈ విద్యార్థులందరూ మరిన్ని ఉన్నత స్థానాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కాంతి జయ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వారిని అభినందించారు.

## నేడు లంక గ్రామాల్లో సైదు గంగరాజు 102 జయంతి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** కొల్లేరు లంక గ్రామాల్లో స్వర్గీయ సైదు గంగరాజు 12వ జయంతి సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైదు గంగరాజు అవార్డు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా శుక్రవారం నిర్వహిస్తున్నామని జనసేన రాష్ట్ర కార్యదర్శి వడ్డీ కార్పొరేషన్ ఏపీ స్టేట్ చైర్‌పర్సన్ ఘంటశాల వెంకటలక్ష్మి తెలిపారు. ఆమెతోపాటు జనసేన దెందులూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి తాతపూడి చందు ఉన్నారు.

## విజయరాయి ముత్తనవీడు స్కూలు పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి:** విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ చదువు బాగా చదివేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పెదవేగి మండల విద్యాశాఖ అధికారి అన్నారు. విజయరాయి గ్రామ పరిధిలోని ముత్తనవీడు మోడల్ ప్రైమరీ స్కూల్ ను గురువారం పెదవేగి మండల విద్యాశాఖ అధికారి సందర్శించారు. తరగతులను తనిఖీ చేసారు. విద్యార్థులను ప్రశ్నించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు, కూరగాయల తోటను పెంచడంపై అభినందించారు. హెచ్ఎం బి.నిర్మల కుమారి, టీచర్స్ పాల్గొన్నారు.

## పర్చూరు-కారంచేడు వాగుకు మోక్షం

### శరవేగంగా ఆధునీకరణ పనులు

### ఎమ్మెల్యే ఏలూరి కృషితో

**పర్చూరు, ఆగస్టు 21 (నవభూమి)** పర్చూరు%-%కారంచేడు మధ్యనున్న ఉప్పుటూరు వాగు ఆధునికరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వర్షాకాలంలో వరదలతో రైతుల పంటలు మునిగిపోకుండా ముందస్తు చర్యలతో ప్రభుత్వం కట్టలు బలోపేతం చేస్తోంది. లక్షలాది ఎకరాలకు వరదల అడ్డుకట్టగా నిలిచే ఈ వాగు ఆధునికరణకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపారు. గత వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురైన వాగు పనులు ఇప్పుడు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాగులో పేరుకుపోయిన పూడిక తొలగింపుతో పాటు తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా 4 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టారు. కట్టలను పటిష్టం చేసి, వాగును ఆధునికరించే పనులు వేగవంతం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి కృషిని ప్రశంసిస్తూ రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



### అభినవ శ్రీకృష్ణదేవరాయలు

# ముఖ్యమంత్రి చంద్రబాబు

- ◆ కరువు సీమను సస్య శ్యామలం చేయాలన్నదే సీఎం చంద్రన్న ఆకాంక్ష
- ◆ కరువుప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే





**పుట్టపర్తి ఆగస్టు 21 నవభూమి:** రాయలసీమ ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చిన అభినవ శ్రీకృష్ణదేవరాయలు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి మండలం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలకు గురువారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా గంగ పూజ కార్యక్రమం నిర్వహించారు. హంద్రీనీవా కాలువలో పారుతున్న కృష్ణా జలాలకు వేద పండితులు మంత్రోచ్ఛరణాల మధ్య గంగకు పసుపు, కుంకుమ , సారే సమర్పించి పుష్పాభిషేకం చేశారు. అక్కడే పారుతున్న కృష్ణాజిల్లాలను తలపై గంగ నీళ్లు చల్లుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని కొనియాడారు. 600 సంవత్సరాల క్రితం మృతి చెందిన శ్రీకృష్ణదేవరాయలు ప్రతి గ్రామానికి ఒక చెరువు ఆలయం ఏర్పాటు చేసినందుకే ఇప్పటికీ ప్రజల మధ్యలో శాశ్వతంగా నిలిచిపోయారని గుర్తు చేశారు. అదేవిధంగా ఎడారి ప్రాంతమైన రాయలసీమ కు కృష్ణాజిల్లాలో తీసుకురావాలనే ఆలోచనతో తీసుకొచ్చిన హంద్రీ నీవా ప్రాజెక్టుకు తొలి రూపకర్త టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావే కారణం అన్నారు. అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతోనే హంద్రీనీవా ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ఇక్కడికి కృష్ణా జలాలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకముందు ఈ ప్రాంతంలో 1000 అడుగులు తవ్వినా చుక్క నీరు లభించలేదని, ఇప్పుడు 100 అడుగుల్లోపే పుష్కలంగా నీరు దొరుకుతోందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి అక్కడి నుండి మారాలకు సుమారు 370 కిలోమీటర్లు హంద్రీనీవా కాలవ ద్వారా కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి వచ్చాయంటే అందుకు ప్రధాన కారకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రత్యేకంగా గుర్తు చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణా జలాలతో అన్ని చెరువులను నింపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు రావడం వల్ల రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం ,పండ్ల తోటల సాగు పెరిగి రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా గత ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోపే పెన్షన్ల పెంపు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మాస పుత్రిక అన్నారు. హంద్రీనీవా రాకముందు ఈ ప్రాంతం ఎడారి గా ఉండేదని టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి అన్ని చెరువులకు కృష్ణా జలాలు తీసుకురావడంతో ఆ బీడు భూములు నేడు పచ్చని పంట పొలాలుగా దర్శనమిస్తున్నాయని తెలిపారు. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు లో 193 చెరువులకు కృష్ణా జలాలు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతోనే శ్రీకారం చుట్టామన్నారు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ప్రతి ఎకరాకు నీళ్లు అందించే బాధ్యత తీసుకుంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా బుక్కపట్నం చెరువు కింద నీటి ముంపుకు గురై నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి కూటమి ప్రభుత్వం దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. హంద్రీనీవా కాలువపై రైతుల విన్నపం మేరకు కొన్నిచోట్ల బ్రిడ్జి నిర్మాణాలు చెరువులకు నీరు వదిలే ప్రాంతాల్లో తప్పకుండా స్లూయిజ్ గేట్లను ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.

### బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలను

# విడుదల చేసిన ఎమ్మెల్యే

**పుట్టపర్తి ఆగస్టు 21 నవభూమి:** పుట్టపర్తి నియోజవర్గంలో ఆరు మండలాలకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చి నియోజవర్గంలోని 193 చెరువులను నింపుతామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి కామెంట్స్ ఇలా ఉన్నాయి. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాం. రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం. రాయలసీమ ప్రాంతంలో హంద్రీ నీవా ప్రాజెక్టు రూపకర్త మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్. హంద్రీనీవా ను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది బాబే. రాయలసీమ అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. పుట్టపర్తి నియోజవర్గంలో 193 చెరువులకు ,2 రిజర్వాయర్లు కృష్ణా జలాలతో నింపి ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాం. రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్: రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ కు అక్కడి నుంచి మారాల వరకు 370 కి మీ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా,తుంగభద్ర నీటితో పుట్టపర్తి నియోజవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. బుక్కపట్నం చెరువు తోపాటు ఆ ప్రాంతంలో 14 చెరువులకు నీళ్లు ఇచ్చి బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్ కు 0.04 టీఎంసీల సామర్థ్యంతో నీటి నింపుతామన్నారు. కరువు సీముగా ప్రసిద్ధిగాంచిన రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాల అందించిన రాయలసీమ అపర భగీరథుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.





# సీతంపేటలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు

- ◆ గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని పంచాయతీ కార్యదర్శి అయినాల సురేష్

**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సీతంపేట గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని సీతంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అయినాల సురేష్ అన్నారు. గురువారం దెందులూరు మండలం సీతంపేట గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి ఆయినాల సురేష్ పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అయినాల సురేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వర్షకాలంలో ఇంటి చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి తెలియజేశారు



## చేయూత కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** పెదవేగి మండలంలోని సూర్యారావుపేట గ్రామంలో జెట్టి సత్యవతి 60 సంవత్సరాలు ఉన్న ఒంటరి వృద్ధ మహిళకు ఈనెల చేయూత కార్యక్రమం ద్వారా నిత్యవసర సరుకులు, కొబ్బరాకులతో ఉన్న ఇల్లుకు గోడ నిర్మించుకోవడానికి నిర్మించుకోవడానికి 10,000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు మేకా లక్ష్మీనారాయణ పరసా నాగర్జున ,మరిదు లక్ష్మణరావు వీరంకి శ్రీనివాసరావు రాజు తదితరులు కలిసి ఆ కుటుంబానికి అందజేశారు

## పెదవేగి తహశీల్దార్‌కు నతిపత్రం



**దెందులూరు ఆగస్టు 21 :** సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు పెదవేగి మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల శారీలు తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కన్వీనర్ పి ప్రసాద్ ప్రాజెక్టు లీడర్ కే భారతి సెక్టార్ లీడర్లు ఎం కృష్ణవేణి పెదవేగి నిర్మలాదేవి కొప్పాక బేబీ రాణి విజయరాయి సిహెచ్ నాగ తులసి అనంతలక్ష్మి బేబీ సరోజినీ అనురాధ తదితరులు పాల్గొన్నారు సెక్టార్ లీడర్ సిహెచ్ నిర్మలాదేవి మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని వేతనాలు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు

## కొవ్వలి ప్రముఖ సింగర్ ఇంటేటి వేళంగిణికి స్పెషల్ జ్యూరీ అవార్డు

### ప్రముఖ సింగర్‌కు బెస్ట్ సింగర్ అవార్డు



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి. :** దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన ప్రముఖ సినీ పాటల సింగర్,ఇంటెంటి వేళంగిణీకి హైదరాబాదులోని నాంపల్లి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ప్రముఖ విశ్వ జననీ సంస్థ ద్వారా బెస్ట్ సింగర్ మరియు స్పెషల్ జూరియా అవార్డును విశ్వ జననీ ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం చేతుల మీదుగా ఇంకేంటి వేళంగిణీ కి అందజేశారు. శాలువా బోకేలను అందించి పలువురు అభినందించారు

## ణేష్ ఉత్సవాలకు మండపాల పోలీస్ పర్మిషన్ తప్పనిసరి: ఎస్సై రాజేష్



**ఉప్పలగుప్తం (నవభూమి)** డా. బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం వినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా గణేష్ సేవ్ నెట్‌అనే వెబ్సైట్ ప్రారంభించింది. మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లోఅనుమతులు పొందవచ్చు. అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే హూ ఆర్ కోడ్తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ( ఎన్‌ఓసిజారీ చేస్తారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఈ అనుమతులు తప్పనిసరి. ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ఉత్సవాలను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడింది కావున అందరూ కూడా తప్పకుండా ఉత్సవాలకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుని అనుమతులు తీసుకోవలసిందిగా ఉప్పలగుప్తం ఎస్.ఐ గారు తెలియపరచడమైనదిలి

## కొవ్వూరు ఏఎంసీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న చింతమనేని

**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** దెందులూరు శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం లోని కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాదెండ్ల శ్రీరామ్ చౌదరి ప్రమాణస్వీకారం మహోత్సవానికి కొవ్వూరు ఎమ్మెల్యే శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు గారితో సహా ముఖ్యఅతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బొకేనా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు



## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**బాపట్ల - నవభూమి :** ఒంగోలు పట్టణంలో ఆగస్టు 23,24,25 తేదీల్లో జరుగుతున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాపట్ల మండలం చుండూరుపల్లిలో గురువారం సీపీఐ పార్టీ 28వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల ప్రారంభ రోజైన 23వ తేదీన ఒంగోలు నగరంలో రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేయు పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు అభిమానులు పాల్గొనే వేలాది మందితో ప్రదర్శన నిర్వహించబడుతుందన్నారు. అనంతరం గొప్ప భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సీపీఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. రాజా, సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి వేలాదిమంది ఆ ప్రదర్శన బహిరంగ సభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి నియోజకవర్గంలో నుంచి కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలు సీపీఐసానుభూతిపరులు ప్రజలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల అంకమ్మరావు, బొజ్జ శ్రీహరి, ఇండ్ల మహా లక్ష్మయ్య, పొట్లూరు వెంకయ్య, పొట్లూరు శివన్నారాయణ, యాటగిరి మరియమ్మ, ఇండ్ల లక్ష్మి, పొట్లూరి ఆదినారాయణమ్మ, యాటగిరి శకుంతలమ్మ, పొట్లూరు వెంకటలక్ష్మి, ఇండ్ల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో వైభవంగా శ్రీ పరమటమ్మ ఉత్సవాలు



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి:** ఏలూరు స్థానిక కొత్తపేట పాత నీళ్ల ట్యాంకు ఆవరణలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పరమటమ్మ (గువనా లమ్మ) పోతురాజు బాబు వార్షిక మహోత్సవములు గురువారం నాడు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పులు వాయిద్యాలతో, మేళ తాళాలతో అమ్మవారి సంకీర్తనలతో, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. ఆలయానికి వివిధ రకముల పుష్పాలు, అరటి పిలకలు, మామిడి, వేపాకుల తోరణములతో కళకళలాడింది. శ్రీ పరమటమ్మ ఆలయానికి 41,42 43 డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా భక్తులు తమ ఇంట వండిన హారధి, చక్కరాపొంగలి, పసుపు, కుంకుమ, అరటిపళ్ళు, కొబ్బరికాయ నైవేద్యం సమర్పించారు.

## ఘనంగా రాష్ట్ర వీరశైవ లింగాయత్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న ప్రమాణ స్వీకారం





**అనంతపురం ఆగస్టు 21 నవభూమి బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని ఆయన నివాసంలోరాష్ట్ర వీరశైవ లింగాయత్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జే ఎం డి ఉమాదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన తుల్జాపూర్ ప్రమాణస్వీకారం జరిగింది. అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ టిడిపి నేత గడ్డం సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసి రాష్ట్ర చైర్మన్ స్వప్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని బీసీలకు ఎప్పుడూ కూడా పెద్దపీట వేస్తున్నారన్నారు. 1982 లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ నీ స్థాపించినప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. 43 సంవత్సరాలు నుంచి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. దళిత మహిళను హెూం మంత్రిని చేసిన ఘనత టిడిపి దేని అన్నారు. బీసీ మహిళ అయినా తనకు రాష్ట్ర వీరశైవ లింగాయత్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా అధిష్టానం నియమించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తనకు ఈ బాధ్యతను అప్పచెప్పినందుకు మరింత ఉత్సాహంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తుల్జాపూర్ స్వప్న కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పెన్షన్ తొలగించడం దుర్మార్గం

### దివ్యాంగుల పెన్షన్లు ఇచ్చింది మీరే తీసేయడం మీరేనా..?



**మర్రిపాడు నవభూమి న్యూస్:** వైఎస్ఆర్సిపి మండల యువజన అధ్యక్షులు చంద్ర నారాయణస్వామి అర్హులైన దివ్యాంగుల పెన్షన్ లు తొలగించడం వలన ఆత్మకూర్ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి మండల యువజన అధ్యక్షుడు చంద్ర నారాయణస్వామి ఆధ్వర్యంలో దివ్యాంగులు కలిసి ఎంపీడీవో ముందు నిరసన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ లు రీ వెరిఫికేషన్ పేరు తో మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో పదుల సంఖ్యలో పెన్షన్ లు తొలగించడం జరిగిందన్నారు. తొలిగించి వారందరూ అర్హులైన దివ్యాంగులు కేవలం పెన్షన్లు తొలగించాలని దురుద్దేశం తో దివ్యాంగుల అర్హత శాతం తగ్గించి వారి పెన్షన్ లు తొలగించడం దుర్మార్గమని ప్రస్తుతం అన్హరులుగా పెన్షన్ తొలగించిన దివ్యాంగులు 2014 సంవత్సరం అప్పుడు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నుంచి పెన్షన్ లు తీసుకుంటున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లు తొలగించిన వారికి పునః పరిశీలించిన చేసి ప్రతి దివ్యాంగునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దివ్యాంగులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

### సీఐటీయూ జిల్లా నాయకులు పి. రామకృష్ణ డిమాండ్



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన 1810 మినీ వర్కర్లను క్వాలిఫికేషన్లో రిలాక్షేషన్ ఇచ్చి మెయిన్ వర్కర్లగా మార్చలని దెందులూరు మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా, మానవహారం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి. రామకృష్ణ మండల కార్యదర్శి పి.రమాదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదన్నారు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు. ఈ కాలంలో పనిభారం పెరిగిందని 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని తెలిపారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదని దుయ్యబట్టారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యటం లేదన్నారు. పోషణట్రాక్టరు, బాలసంజీవిని యాప్పు అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయటంలేదని విమర్శించారు. మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉందని, కాని అధికారులు లబ్దిదారులు కు పోటోక్యాప్చర్, ఓటిపి, ద్వారా నే సరుకులు ఇవ్వాలని నిబంధన చేయడం దుర్మార్గమన్నారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటంలేదని, నెట్ సిగ్నలేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్దిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీలును మెయిన్ వర్కర్లు గా మార్చుతూ జీవో ఇవ్వాలని కోరారు. ఎఫ్ ఆర్ ఎస్, అవుట్ రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. లిఅనంతరం మండల తాసిల్దార్ బి సుమతికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి రంగమ్మ, పి జ్యోతి, లక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు

## తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచే చర్యలు నిర్వర్తించాలి

- బిఎల్ఓలను గుర్తించండి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్





**అనంతపురం ఆగస్టు,21 నవభూమి బ్యూరో:** ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ తొలుత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నందు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు సూచనలు తెలుపవలసినదిగా కోరారు. జిల్లాలో బూత్ స్థాయి ఏజెంట్ల ను గుర్తించాలని అన్నారు. ఓటరు జాబితాలో తప్పులు గుర్తించి ఉంటే సదరు జాబితాను రాబోవు సమావేశానికి తీసుకు రావాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పించవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, బిజెపి ఎన్. కళ్యాణ్ కుమార్, బీఎస్పీ ఏ. సుబ్బారాయుడు, కాంగ్రెస్ కె. భరణి, ఆమ్ ఆద్మీ డి. నాగరాజు, సీపీఐ (ఎం), వైఎస్సార్ సిపివెంకట్, రవి నాయక్, జనసేన అబ్దుల్లా , ఇతర ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# కొండలరావుపాలెంలో తీవ్ర ఉద్రిక్తత

- టిడిపి వర్సెస్ వైసిపి మధ్య తీవ్ర ఘర్షణ
- కొండల రావుపాలెం గ్రామంలో 144 సెక్షన్ అమలు



**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** పెదవేగి మండలం కొండలరావు పాలెం లో మరోసారి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. క్షణం క్షణం భయం భయంగా గ్రామంలో టెన్షన్ టెన్షన్ హై టెన్షన్ నెలకొని ఉంది. 2019 24 మధ్య చేపల చెరువులకు సంబంధించిన సొమ్ము చెల్లించకుండా దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మమ్మల్ని మోసం చేశాడని పేర్కొంటూ ఏలూరు రూరల్ మండలం పత్తి కోళ్ల లంక, శ్రీపర్రు గ్రామాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో గురువారం కొండలరావు పాలెం లోని అబ్బయ్య చౌదరి ఇంటిదగ్గరకు చేరుకున్నారు. అయితే లంక గ్రామస్తులు అబ్బయ్య చౌదరి ఇంటికి వస్తున్నారని తెలుసుకున్న వైసీపీ శ్రేణులు అబ్బయ్యచౌదరి నివాసం దగ్గరకు భారీగా తరలివచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం సాగింది. లంకవాసులు అబ్బయ్య చౌదరి ఇంటిని చుట్టుముట్టడానికి వస్తున్నారని సమాచారం బుధవారం రాత్రి అందుకున్న పోలీసులు గురువారం ఉదయానికి భారీ సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు చెక్ పోస్ట్ లను కొండలరావు పాలెం గ్రామంలో ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా ఎటువంటి సమావేశాలు, సభలు నిర్వహించడం, బృందాలుగా సంచరించడం గాని చేయవద్దని నూజివీడు డిఎస్పి వైవివి ఎన్వి.ప్రసాద్ బుధవారం రాత్రి హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని కూడా పోలీసులు హెచ్చరించారు. అయినప్పటికీ పోలీసులు ఆదేశాలు బేఖాతరు చేస్తూ అటు వైసిపి వర్గీయులు ఇటు లంకల వాసులు భారీగా అబ్బయ్య చౌదరి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల ఆదేశాలను పట్టించుకోకుండా ఇరువు వర్గీయులు ఒకరిపై ఒకరు దూషణలు కొనసాగించారు. మాకు ఇవ్వాల్సిన చేపల చెరువుల బకాయి ఇచ్చేస్తే తిరిగి వెళ్ళిపోతామని లంకవాసులు పేర్కొంటుండగా, మీకు సొమ్ము ఇవ్వాల్సి ఉంటే దానికి సంబంధించిన ఆధారాలు తీసుకువస్తే ఆ సొమ్ము ఇప్పిస్తామని వైసిపి వర్గీయులు ఎదురుదాడికి దిగారు. దీంతో ఏం చేయాలో తెలియని విషమ పరిస్థితిలో పోలీసులు ఆలోచనలో పడిపోయారు. చేపల చెరువుల కౌలు సొమ్ము ఐదేళ్ల కు సంబంధించి రూ. 8 కోట్లకు పైగా సొమ్ము బకాయి ఉందని పేర్కొంటూ లంకల గ్రామస్తులు పది నెలలుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి విదేశాల నుంచి రావడంతో మరోసారి బకాయి సొమ్ము వివాదం తెరపైకి వచ్చింది. బకాయి సొమ్ము ఇచ్చేంతవరకు అబ్బయ్య చౌదరి నివాసాన్ని వీడేది లేదని పేర్కొంటూ లంకల గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. బకాయి సొమ్ము ఇచ్చేంతవరకు అబ్బయ్య చౌదరి కి చెందిన పొలాల్లో పంట ఉత్పత్తులను తీసుకొని లంకల గ్రామస్తులు పంట కోయనీయకుండా అడ్డపడుతూనే వచ్చారు. అయితే గురువారం ఉదయం అబ్బయ్యచౌదరి వర్గీయులు పామాయిల్ గెలలను నరికి తరలించారు. విషయం తెలుసుకున్న లంకల గ్రామస్తులు వాటిని అడ్డుకోవడానికి భారీగా తరలివచ్చారు. అప్పటికే పామాయిల్ గెలలు తరలించడంతో లంకల గ్రామస్తులు, అబ్బయ్య చౌదరి ఇంటి వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాలు తోపులాట జరిగింది డి.ఎస్.పి సీఐఎస్ఐ పోలీస్ బలగాలు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఇరువర్గాలను అక్కడ నుంచి పంపించి వేశారు. ఈ వివాదంలో పోతునూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబును కొంతమంది వైసిపి ముకలు కొంతమంది దాడి దాడి చేయడంతో దెబ్బలు తగిలే అంటూ చలసాని రాంబాబు దెబ్బలతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వివాదం కొనసాగుతుండగా పోలీసులు 144 సెక్షన్ అమల్లో ఉంచారు

## మతాల పేరుతో దాడులు హేయం

### ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి జీవన్ కుమార్





**దెందులూరు ఆగస్టు 21 నవభూమి :** మతాల పేరుతో దాడులు చేయడం హేయమైన చర్య అని అన్ని మతాల నాయకులు ఇతర మతాలను విమర్శించకుండా సమాజంలో మంచి చేయడానికి దోహదపడాలని క్రీస్తు ప్రేమ బోధనలు చెడు మార్గంలో ఉన్న వారిని సన్మార్గంలోకి నడిపిస్తాయని ఆలిండియా పాస్టర్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పాస్టర్ జీవన్ కుమార్ అన్నారు. గురువారం సత్రంపాడు గచ్చ మనే సెంట్రల్ చర్చ్ లో ఏలూరు సిటీ పాస్టర్స్ ఫెడరేషన్ దైవ సేవకుల సమావేశం జరిగింది. బిషప్ కారు పార్టీ శాంతి సాగర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని వారి సేవలు విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ జి సుభద్రరావు కిరణ్ పాల్ పి పి ఎస్ కిరణ్ పాల్ జిల్లా అధ్యక్షులు చిక్కాల కార్యదర్శి మహేష్ ట్రెజరర్ జేమ్స్ విజయ్ కుమార్ ఏలూరు సిటీ పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు గ్రేస్ జాన్ జాయింట్ సెక్రటరీ రూబేను ఏలూరు జిల్లా మండలాల నాయకులు సేవకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ డాక్టర్ జీవన్ కుమార్ లోకంలోని ప్రజలందరి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

## తవ్వకాలలో నిలిచిన మురుగు నీటి తరలింపు

### పలు వార్డులు పర్యటించిన మునిసిపల్ కమిషనర్







**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డు లో గురువారం ఉదయం మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. త్రవ్వ కాలువ వద్ద నిలిచిన మురుగు నీటి తరలింపు విషయమై సిబ్బందిని పిలిపించి అప్పటికప్పుడు సరిచేయించారు. సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు రోజువారి పనితీరు రిజిస్టర్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేసారు. వార్డులలో చేసే పారిశుధ్య విషయంలో పారిశుద్ధ కార్మికులకు నిర్దిష్టమైన సూచనలు చేసి ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూడాలని అన్నారు. గృహాల చుట్టుపక్కల నిలిచి ఉన్న నీటి లో యాంటీ లార్వాల్ పిచ్చికారి నిర్వహించి అవసరమైన చోట ఆయిల్ బాల్స్ ను ఉంచాలని అన్నారు. ప్రధాన రోడ్ల లో అంతర్గత రోడ్ల లో ఎక్కడ చెత్త నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. జమ్ములపాలెం రోడ్ లోని డంపింగ్ యార్డు ను పరిశీలించిన ఆయన బయో మైనింగ్ జరుగుతున్న తీరునుగూర్చి అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పట్టణం లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం విషయంలో రాజీ పడవద్దు అని, దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, జరిమానాలు విధించి మున్సిపల్ కమిషనర్ దృష్టికి రోజువారి నివేదిక తెలియజేయాలని అన్నారు. సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన, టిఫిన్ చేయడానికి వచ్చిన వారిని ఆహార నాణ్యత గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. తర్వాత స్వయంగా ఆయన క్యాంటీన్ ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. అనంతరం వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును పరిశీలించిన ఆయన పార్కు సుందరీకరణ పనుల విషయమై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. యస్. అర్. కృష్ణా రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ లు. సయ్యద్ నజీర్ ,సి. హెచ్. కరుణా పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## కలెక్టర్ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు

**పెద్దపంజాణి నవభూమి:** గురువారం ఉదయం కోగిలేరు ఎస్ టీ కాలనీ నందు కలెక్టర్ ఆదేశముల మేరకు మెడికల్ క్యాంపు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది ఈ మెడికల్ క్యాంపు నందు రక్త పరీక్షలు, ఈసీజీ, మహిళలకు సంబంధించిన పరీక్షలు మరియు చిన్నపిల్లలకి సంబంధించిన టెస్టులు కూడా చేయడం జరిగినది ఈ కార్యక్రమము డాక్టర్ మాధవి రాధాకృష్ణ ఎం పి హెచ్ ఎస్, ఎం ఎల్ హెచ్ పి , కావ్య, ల్యాబ్ టెక్నీషియన్ కుసుమకుమారి, ఎంపీహెచ్ఏ నాగార్జున, వెంకటరమణ, సుజాత, ఆశా వర్కర్లు లలిత, అమృత 104 డిఈఓ ప్రవీణ్ కుమార్ తాసిల్దారు హనుమంతు, ఇన్చార్జి ఎంపీడీవో వ శారదా దేవి, సచివాలయం ఉద్యోగస్తులు అందరి ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది మరియు ఈ కార్యక్రమమునకు సర్పంచి రమేష్ బాబు, టిడిపి నాయకులు మురహరిరెడ్డి, చెంగారెడ్డి, మాజీ సర్పంచి శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించడం అయినది



# స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై కేపిఐసి 95% వివరాలను వెబ్ సైట్‌లో పొందుపరిచాం






**బాపట్ల - నవభూమి :** స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై కే పి ఐ సి 95% వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టి కి తీసుకు వెళ్లారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర, జల శక్తి మిషన్, స్వామిత్వ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ప్రభుత్వ సేవలు-ప్రజాభిప్రాయంపై సి ఎస్ సమీక్షించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై స్పష్టమైన నివేదికలను పంపామని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయిలోని అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నంగాకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. స్వామిత్వ సర్వే గ్రామాల్లో జరుగుతుందన్నారు. గ్రామ కంఠం ఆధారంగా సర్వే పక్కాగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
22 । ఆగస్టు । 2025

# కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్‌ని 25వ తేదీలోపు పూర్తి చేస్తాం: సీఎస్



**అనంతపురం, ఆగస్టు 21 నవభూమి:** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ఎంఐ ట్యాంకులు గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ కి సంబంధించిన డేటా అప్లోడ్ ని 25వ తేదీలోపు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 45 శాఖల నుంచి 300 ఇండికేటర్స్ కి సంబంధించి డేటా పారదర్శకంగా సేకరించి అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో సానుకూల ప్రజా దృక్పథంకు సంబంధించి మరింత పురోగతి తీసుకురావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ అశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడీఎస్ పిడి నాగమణి, ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, సర్వే ఏడి రూప్లనాయక్, డిపిఓ నాగరాజునాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘంటావారిగూడెంలో అశ్లీల నృత్యాలు.. మద్యం పార్టీ



**నల్లజర్ల, నవభూమి:** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటవారి గూడెం శివారు గుణ్ణం సురేష్ కొబ్బరితోటలో మంగళవారం రాత్రి 25 మంది పురుషులు, ముగ్గురు యువతులతో కలసి అశ్లీల నృత్యం చేస్తుండగా నల్లజర్ల సీఐ బాలశౌరి తన బృందం తో దాడి చేసి వారిని అరెస్ట్ చేసినట్టు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. బుధవారం నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. ఉం గుటూరు మండలం నారాయణపురం గ్రామా నికి చెందిన గుణ్ణం సురేష్, వెజ్జు వెంకట దుర్గా సుబ్బారావు, ఆగసిస్త నాగ వెంకట దుర్గాప్రసాద్, కిలపర్తి దుర్గాశ్రీనివాస్ మరో 21మంది, తాడేపల్లి గూడెం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువతులతో కలిపి గుణ్ణం సురేష్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరితోటలో పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తోటలో 'యు' ఆకారం లో టేబుల్స్ వేసుకుని పురుషులు మద్యం సేవిస్తుండగా, యువతులు ఆ ఖాళీ ప్రదేశంలో అశ్లీల నృత్యాలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4 మద్యం బాటిళ్లు, రూ.10 వేలనగదు, ఆరు కార్లను స్వాధీ నం చేసుకున్నట్టు డీఎస్పీ దేవకుమార్ తెలిపా రు. గతేడాది ఆగస్టు 16న కూడా వీరు ఇదేవిధంగా యువతులను తీసుకుని వచ్చి డ్యాన్స్ చేస్తుం దగా వారిపై కేసు నమోదు చేయడం జరిగింద న్నారు. వీరిలో వెజ్జు వెంకటదుర్గా సుబ్బారావుపై ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని, వీరిని అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్టు చెప్పారు.

## కర్నూలు జీజీహెచ్‌లో వివాదం




**కర్నూలు నవభూమి:** కర్నూలు జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు మధ్య వివాదం రగులుకుంటోంది. ఆసుపత్రిలో అభివృద్ధి పనుల విషయంలో ఇద్దరి మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. ఏకంగా సమీక్ష సమావేశం నుంచి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఈఈ) బయటకు వెళ్లే వరకు వచ్చింది. బుధవారం కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ చాంబర్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో రూ.45 లక్షలతో నెఫ్రాలజీ, యురాలజీ, న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ల మరమ్మతుల పనులు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఆపరేషన్ థియేటర్ల పనులు ఆలస్యం అవుతున్నాయనీ, దీని వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాలుగు నెలలుగా పనులు సాగుతున్నాయనీ, గతంలో పని చేసిన ఇన్‌చార్జి ఈఈ కరీముల్లా వేగంగా స్పందించేవారనీ సూపరింటెండెంట్ చెప్పడంతో ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ తీవ్ర అసహనానికి గురయ్యారు. పనుల నాణ్యతపై తనకు చెప్పకుండా ఏకంగా ఏపీఎంఎస్ఐడీసీ ఎండీకీ ఎలా ఫిర్యాదు చేస్తారని ఈఈ ప్రశ్నించారు. తన సర్వీసు 35 సంవత్సరాలు ఉందని, తన ముందే గతంలో పని చేసిన ఇంజనీర్ అధికారిని పొగడటం ఏమిటన్నారు. ఏకవచనంతో పిలుస్తారా? అంటూ వాదనకు దిగారు. గతంలో పని చేసిన కరీముల్లాతోనే పనులు చేయించుకోండి అంటూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటన ప్రస్తుతం జీజీహెచ్ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.

## రైతులు పంటలను కాపాడుకోవాలి

**మద్దికెర-నవభూమి:** పది రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పంటలను కాపాడాకోవాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త కే.రాఘవేంద్ర చౌదరి సూచించారు. బుధవారం మద్దికెర, బురుజుల గ్రామాల్లో పొలం పిలుస్తుందిలో భాగంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కంది లో అధిక తేమను తట్టుకోవడానికి 500 ఎంఎల్ నానో డీఏపీ, 500 ఎంఎల్ నానో యూరియా పిచికారీ చేయాలన్నారు. అదే విధంగా 500 గ్రాముల సీవోసీని మొక్కల వేర్లు తడిసేలా పిచికారీ చేసుకోవాలన్నారు. ఆముదం పంటలో కాయకుళ్లు తెగులు నివారణకు ఎంట్రాకల్ 500 ఎంఎల్ ్ర ఎకరానికి పిచికారీ చేయాలని, పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఫ్రిపోనిల్, ఇమిదా చెలోఫ్రిడ్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. పొలాల్లోని నీటినకి బయటకు పంపాలన్నారు. ఇష్టానుసారంగా మందులు పిచికారీ చేయకుండా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఏ పీటీసీ సమన్వయకర్త సుజాత, ఏవో యు.రవి, ఏఈవో బోజరాజు, వీఏఏ ఆనంద్, వంశీ, ఎంపీఈవో హేమసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### గోదావరి పెరుగుతున్న ఉధృతి

# మునుగుతున్న లంక గ్రామాలు

◆ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులు ఆదేశాలు





**అమలాపురం. ఆగస్టు21. (నవభూమి ప్రతినిధి):** ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి వరద పోటు ఎత్తటంతో భద్రాచలంలో వడి పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తూ ఉండడంతో నీటిమట్టం 51.50 అడుగులు ఉండగా 13.43 లక్షలు క్యూసెక్కులు ప్రవాహం దిగుకు వెళుతుంది రెండవ ప్రమాద హెచ్చరిక అమలులో ఉంది నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ . చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వే స్తున్నారు ముందుగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలెక్టర్ మహేష్ కుమార్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ఉధృతమవుతే తూర్పుగోదావరి కోనసీమ జిల్లాలో ఉద్యాన పంటపై కొంత ప్రభావం చూ పే అవకాశం ఉందని కోనసీమలోని లంకలకు రాకపోకలకు ఇప్పటికే బోట్లు యంత్రాంగం ఏర్పాటు చేయగా మరి ఉధృతంగా వడి పెరిగితే పునరావసం కల్పించేందుకు కేంద్రాలు సిద్ధం చేశారు ఏటుగట్ల పొడవునా జన వనరుల శాఖ అధికారులు అప్రమత్తమై గస్తి ఏర్పాట్లు చేశారు వరద ప్రభావం ఎక్కువగా పి గన్నవరం. మామిడికుదురు. రాజోలు. సఖినేటిపల్లి .అయినవిల్లి. ముమ్మడివరం .ఐపోలవరం. కాట్రేనికోన మండలాలపై ఈ ప్రభావం ఉంటుంది కాబట్టి ఇప్పటికే అన్ని శాఖల అధికారులను ముందుగానే జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అప్రమత్తం చేశారు గోదావరి పెరుగుతున్న వరద కారణంగా నీట మునిగిన లం గ్రామాలైన కొమరాజులంక. గోపాలపురం. ఉ బలంక. ఆలమూరు .వరద ప్రాంతాలను మామిడికుదురు మండలం పాసర్ల పూడి. అప్పనపల్లి .రాజోలు. మేకల పాలెం. నున్న వారి బాడవ. అయినవిల్లి లంక ఎదురు బిడియం అయినవిల్లి లంక. వీరవల్లిపాలెం .కపిలేశ్వరం. మండలంలోని అద్దంకివారిలంక. తొత్తర మూడి. పెదలంక. కొండు కుదురులంక. పొట్టిలంక .చింతన లంక మునిగిని గ్రామాలను గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ . జెసిటీ నిశాంతి ఆర్డీవో మాధవి లు పర్యవేక్షిస్తూ . ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా అధికారులఅప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# జిల్లాలో వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్

◆ వరద విపత్తును ఎదుర్కోవాటానికి జిల్లా అధికార యంత్రాగం సిద్ధం ◆ జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి







**బాపట్ల - నవభూమి :** కృష్ణానది వరదల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం కొల్లూరు మండలంలోని లంక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, గ్రామస్తులతో సమావేశమై పంటల నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారులు వెంటనే పంట నష్టం అంచనాలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పర్యటనలో భాగంగా పోతుర్లంక డ్రెయిన్‌ను పరిశీలించిన కలెక్టర్, కాలువల రాకపోకలను నియంత్రించాలని సూచించారు. దోనెపూడి అగ్రికల్చర్ సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించి వారికి భరోసా ఇచ్చారు. పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించి, చిలుమూరులంక గ్రామంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం కృష్ణా బ్యారేజీ నుంచి ఐదు లక్షల 13 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోందని ఇంత కన్న అత్యధికంగా వస్తే జిల్లాలో వరద ముప్పు మొదట చిలుమూరులంక గ్రామమేనని కలెక్టర్ వివరించారు. అధిక వరద వస్తే ఈ గ్రామంలోకి నీరు చేరే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలలో 22 లంక గ్రామాలు వరద ముంపునకు గురియ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అయితే ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని చెప్పారు. లంక గ్రామాల్లో ప్రతి నివాస ప్రాంతానికి 25 మంది సచివాలయ సిబ్బంది, ఇద్దరు మండల అధికారులను నియమించామని, రహదారులపై వరద నీరు ప్రవహించే చోట 24 గంటలు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాపలా కాస్తున్నారని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా ప్రతి ఇంటిని వారిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గత వరదల అనుభవంతో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ఆయన చెప్పారు. లంక గ్రామాల్లో ఒక నెల ముందుగానే నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, వృద్ధులు, మంచం పట్టిన రోగులు, దీర్ఘకాలిక రోగుల వివరాలు సేకరించామని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఆయన స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జీవో ప్రకారం పరిహారం అందిస్తామని, అవసరమైన చోట విత్తనాలను మళ్లీ పంపిణీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రెండో హెచ్చరిక విడదాల అయితే వరద విపత్తు ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా జిల్లా అధికార యంత్రాగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. - కొల్లూరు మండల పర్యటనలో కలెక్టర్ ఆగ్రహం : కొల్లూరు మండలంలోని చిలుమూరులంక గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ జె.వెంకట మురళి, అక్కడి యానాది కుటుంబాల జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, పక్క ఇళ్ళు లేవని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడివో కె.నరసింహారావు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ లేని కుటుంబాలకు వెంటనే ఆధార్‌తో పాటు రేషన్, జాబ్ కార్డులు ఇవ్వాలి, పక్క ఇళ్ళు కల్పించాలి, మూడు యానాది కుటుంబాలను పీ4 ప్రోగ్రాంలో తహసీల్దార్ దత్తతకు తీసుకోవాలని ఆదేశించారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటనలో ఇంచార్జి జేసీ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, రేపల్లె ఆర్డివో రామలక్ష్మి కొల్లూరు మండల ఎమ్మార్వో, ఎంపిడివో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయక విగ్రహాలు ఏర్పాటుకు

# అనుమతి తప్పనిసరి

**బాపట్ల - నవభూమి :** పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకునే వారు సులభంగా అనుమతులు పొందేందుకు సింగిల్ విండో విధానాన్ని రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు https://ganeshutsav.netఅనే వెబ్‌సైట్‌ను పోలీస్ శాఖ ప్రారంభించిందని పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఈ వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు పొందేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తుదారుడు పోలీస్ స్టేషన్లు లేదా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత పోలీస్ అధికారి స్వయంగా పందిరి, మండప స్థలాన్ని తనిఖీ చేస్తారన్నారు. నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారని ఎస్పీ తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందే విధానాన్ని వివరిస్తూ జిల్లా ఎస్పీ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సింగిల్ విండో విధానంలో దరఖాస్తు చేసుకోను విధానము : %ట్ట్రజూం://స్త్రుఅవంష్ట్రబ్ఖుజ.అవ్% అనే వెబ్సైట్‌ను ఓపెన్ చేసి దరఖాస్తు దారుడు అతడి ఫోన్ నెంబర్ నమోదు చెయ్యాలి, నిర్ధారణ కోసం దరఖాస్తుదారుడు ఫోన్ నెంబర్‌కు ఓ.టి.పి వస్తుంది, దానిని ఎంటర్ చెయ్యాలి, వెంటనే దరఖాస్తు పత్రం వస్తుంది. దరఖాస్తు పత్రంలో దరఖాస్తు దారుని పూర్తి పేరు, చిరునామా,



ఆర్గనైజేషన్ పేరు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్/సర్కిల్/సబ్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం, పందిరి ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, నిమజ్జన ఊరేగింపు ఏ వాహనంలో నిర్వహిస్తారు తదితర వివరాలను పొందుపరిచి సబ్మిట్ చేయాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు వెళు ్తుందన్నారు. సంబంధిత పోలీస్ అధికారి పందిరి, మండప స్థలాన్ని తనిఖీ చేస్తారన్నారు. నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారన్నారు. నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలన్నారు. పోలీస్ వారు సందర్శన సమయంలో క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారన్నారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా పరమైన నియమ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని, పబ్లిక్ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేయవద్దని, సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### గౌరవ ఉప్పలగుప్తం మండల ఎస్.ఐ. రాజేష్



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఉప్పలగుప్తం మండల ఎస్.ఐ తెలియజేశారు. గణేష్ మండపాలు, పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేస్తూ, మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని ఎస్.ఐ గారు తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా https://ganeshutsav.net క్లిక్ చేసి అనుమతులు పొందాలి. ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు సులభంగా పొందవచ్చని మండల ఎస్.ఐ గారు పేర్కొన్నారు. దరఖాస్తు విధానం చేయు విధానం Ganeshutsav.net వెబ్సైటులోకి వెళ్లి New Application క్లిక్ చేయాలి. మొబైల్ నంబర్ ఎంటర్ చేసి OTP ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుంది. దరఖాస్తు ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా. అసోసియేషన్/కమిటీ పేరు. గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు.

ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుందో. ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు. గణేష్ నిమర్జనం తేది, సమయం, వాహన వివరాలు. దరఖాస్తు సమర్పణ అనంతరం సంబంధిత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు. NOC & QR కోడ్ డౌన్లోడ్ చేయు విధానం కమిటీ సభ్యులు https://ganeshutsav.net/applicationStatus% లోకి వెళ్లి మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే, No Objection Certificate (NOC) పాటించాల్సిన నిబంధనలతో కూడిన QR కోడ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. డౌన్లోడ్ చేసిన NOC & QR కోడ్ ను ప్రింట్ తీసి, లేమినేట్ చేసి మండపంలో ఉంచాలి. తనిఖీకి వచ్చే అధికారులు వీటిని పరిశీలిస్తారు. ఎస్.ఐ విజ్ఞప్తి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఉప్పలగుప్తం మండల ఎస్.ఐ. రాజేష్ కోరారు.

## నందీశ్వరుడికి పూజలు



**నంద్యాల-నవభూమి:** శ్రీశైల క్షేత్రంలోని ఆలయ ప్రాంగణంలో లోని నందీశ్వరస్వామికి బుధవారం త్రయోదశి సందర్భంగా విశేష అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకస్వాములతో నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతో, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం, శుద్ధజలంతో అభిషేకాలు నిర్వహించారు. సాక్షిగణపతికి బుధవారం విశేషపూజలు నిర్వహించారు. శ్రీశైలం ప్రాంగణంలోని మల్లికార్జునస్వామి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికా గుండానికి పక్కనే ఉన్న వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. నిత్య కళారాధనలో భాగంగా కర్నూలు సూర్య కల్చరల్ అకాడమీ బృందంతో సంప్రదాయ నృత్యప్రదర్శన నిర్వహించారు. మహానంది: మహానంది క్షేత్రంలోని నందీశ్వరునికి శ్రావణ బహుళ త్రయోదశి, మహాప్రదోషం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం వేదపండితులు ఘనంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. వేదమంత్రాలతో పంచామృతాలు, విశేష చూర్ణికలు, వట్టి వేరు, కురువేరు ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి పర్యవేక్షకుడు పసుపుల సుబ్బారెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యో... పాపం!

**ఆదోని నవభూమి:** అయ్యోపాపం ఎంత ఘోరం జరిగిందంటూ బుధవారం చిగిలిలో విషాద ఘటన ఊరు ఊరినే కన్నీటి శోకసంద్రంలో ముంచేసింది. ఉదయం నుంచి సాయంకాలం దాకా బడిలో గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విన్నారు. తోటి విద్యార్థులతో కలసి సందడి చేశారు. బడి వదలగానే గ్రామ సమీపంలోని ఎర్రగరుసు నీటి గుంతల్లో సరదాగా స్నానాలు చేయాలని అనుకు న్నారో ఏమో.. ఇంటికెళ్లి పుస్తకాల సంచులు పెట్టేసి ఐదు తరగతి చదివే ఏడుగురు విద్యార్థులు ఆ నీటి గుంట వద్దకు చేరు కున్నారు. నీటిలో దిగి క్షణాల్లో ఆనీటిలో మునిగిపోయారు. నీటి మునుగుతూ రక్షించండి.. రక్షించండి..! అంటూ చిన్నా రులు ఆర్తనాదాలు అరణ్య రోధనే అయ్యాయి. ఆరుగురు విద్యార్థులు మృత్యుఒడి చేరారు. గట్టున మరో విద్యార్థి చెప్పడంతో ఈ ఘోరం బయటకు తెలిసింది. లేదంటే ఎప్పటికి తెలిసేదో..! కన్నవాళ్లు, బంధువుల శోకంతో చిగిలి పల్లెవీధులు తడిసి ముద్దాయ్యాయి. ఆస్పరి మండలం చిగిలి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు దాదాపు 110 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఐదవ తరగతిలో 25మంది విద్యార్థులు ఉన్నారు. అందరు విద్యా ర్థులతో పాటుగా ఎర్రబాట శశికుమార్(10), ఎర్రబాట కిన్నెరసాయి(10), కేసరం సాయికిరణ్ (10), ఉప్పలపాటి బీమా (10), గడ్ల వినయ్ (10), షేక్ మహాబూబ్ (10), దుర్గాప్రసాద్ ఉదయం బడికి వెళ్లారు. గురువులు చెప్పిన పాఠాలు ఎంతో శ్రద్ధగా విన్నారు. నోట్ పుస్తకాలు రాసుకు న్నారు. మధ్యాహ్న భోజనం బడిలోనే తిన్నారు. తోటి విద్యార్థులు, మిత్రులతో ఎంతో ఆనందంగా, సందడిగా గడిపారు. సాయంత్రం బడి వదిలే వేళాయింది. అప్పుడు సమయం 3.35 గంటలు. ఇంటికి వెళ్లే బడి గంట (లాంగ్ బెల్) మోగింది. ఆ ఏడుగురు విద్యార్థులు ఇళ్లకు చేరుకొని.. పుస్తకాల సంచులు ఇంట్లోనే పెట్టేసి ముందే అనుకున్నట్లు సాయంత్రం 4.15 గంటలకు గ్రామానికి కిలో మీటరు దూరంలో ఉన్న ఎర్రగరుసు తవ్వకాలు చేసిన గుంతల్లో వర్షపు నీరు ఆగిన నీటి గుంత వద్దకు చేరుకున్నారు.



## గోదావరికి ఉధ్భృతంగా వరద

**అమలాపురం,నవభూమి:** ముం బైలో భారీవర్షాల నేపథ్యంలో భద్రాచలానికి వరద పోటెత్తింది. బుధవారంరాత్రికి రెండోప్రమా ద హెచ్చరిక స్థాయికి భద్రాచలంవద్ద వరద నీరు చేరుకోవడంతో అక్కడినుంచి 10.78లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. ధవళేశ్వరం వద్ద 8.5లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదలడంతో కోనసీమలోని నదీపాయలన్నీ ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.ఉభయగోదావరి జిల్లాల మధ్య ఉన్న సి.గన్నవరం మండలంలోని చాకలిపాలెం కాజ్‌వే పూర్తిగా నీట మునగడంతోపాటు దొడ్డిపట్ల రేవులో ప్రయాణికుల రాకపోకలను నిలిపివేయడంవల్ల సమీప లంక గ్రామాల ప్రజలు పడవలపై ప్రయాణం చేస్తున్నారు. జి.పెదపూడి వద్ద నాలుగు లంకగ్రామాలకు వెళ్లాల్సిన ప్రజలు లైఫ్ జాకెట్ల సహాయంతో బోట్లపైనే ప్రయాణాలు చేస్తున్నారు. వరద నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ మహేష్‌కుమార్ ముమ్మిడివరం మండలం అన్నంపల్లిలోని ఫ్లడ్ స్టోరేజ్ కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ వెంట జేసీతోపాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. వరద పెరుగుతున్న దృష్ట్యా బలహీనంగా ఉన్న ఏటిగట్ల వద్ద రక్షణ చర్యలకు అవసరమైన ఇసుక బస్తాలు, సర్వే కర్రలు వంటి ఇతర మెటీరియల్‌ను సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకాధికారులను ఆదేశించారు. వరదలు, వర్షాల ముంపుతో ఏవిపత్తులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎక్కడా పశు ప్రాణనష్టాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అక్విడెక్టుల పటిష్టతపై తీసుకుంటున్న రక్షణ చర్యలను సమీక్షించారు. ముఖ్యనదీ పరివాహక లంకగ్రామాల్లో ఉన్న పశువులను వరద పెరుగుతున్న దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేలా రైతులను అప్రమత్తం చేశారు. గౌతమీనది పొంగి ప్రవహించడంతో అనేక ప్రాంతాల్లోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఇసుక ర్యాంపు నిలిచిపోవడంతో ప్రభుత్వం

## డిప్యూటీ సీఎం ఇలాకా.. ఇన్‌చార్జిల జమానా




**పిఠాపురం నవభూమి:**కీలకమైన అధికారులకు అదనపు బాధ్యత లు.. ఆపై పనిఒత్తిడి.. భర్తీ కాని పోస్టులు ఇది డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పరిస్థితి. ఇన్‌చార్జిల ఏ లుబడిలో పాలనతో ఇబ్బందికరంగా మారింది.పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలకు మె రుగైన సేవలందించడంతోపాటు పేదరిక ని ర్మూలన, అభివృద్ధికార్యక్రమాలపై ప్రత్యక్ష పర్య వేక్షణ కోసం రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ని యోజకవర్గం కుప్పం తర్వాత ఇక్కడే పిఠాపు రం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పా టుచేశారు. దీనికోసం పలు ప్రాంతాల్లో ఆర్డీవో గా పనిచేసిన ఎ.చైత్రవర్షిణిని పాడా ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమించారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ చైర్మన్‌గా ఉన్నారు. 21శాఖలను పా డా పరిధిలోకి తీసుకురావడంతో అధికారులు, సిబ్బందిపై పూర్తి పర్యవేక్షణ వారికే అప్పగించారు.అధికారుల బదిలీలు, డిప్యూటేషన్లు కూ డా పాడా అంగీకారంతోనే జరపాలని, ప్రత్యామ్నాయ అధికారులు రాకుండా ఇక్కడ పనిచేస్తున్న వారిని రిలీవ్ చేయవద్దని ప్రభుత్వం పాడా ఏర్పాటు జీవోలో స్పష్టం చేసింది. ఇం తవరకూ బాగానే ఉన్నా పాడా ఏర్పాటు తర్వా త కూడా పలువురు అధికారుల బదిలీ, డిప్యూ టేషన్‌పై వెళ్లినా, ఉద్యోగ విరమణ చేసినా కొత్త అధికారులను నియమించలేదు. దీంతో ఇన్‌చార్జిల పాలన కొనసాగుతోంది. పాడా పీడీగా ఉన్న చైత్రవర్షిణి కూడా జిల్లా పర్యాటక శాఖాధికారి ఇన్‌చార్జి బాధ్యతల్లో ఉన్నారు.రెండు చోట్ల ఒక్కరే..నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలు ఉన్నాయి. గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనరుగా ఉన్న రవికుమార్ ఉద్యోగ విరమణ చేయడంతో నాలుగున్నర నెలల క్రి తం పిఠాపురం మునిసిపల్ కమిషనరు నామ కనకరావును ఇన్‌చార్జిగా నియమించారు. అ ప్పటినుంచే రెండుచోట్ల ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయిస్తున్న నేపథ్యంలో పనుల పర్యవేక్షణ, ఇతరత్రా కార్యక్రమాల నిర్వహణ భారం ఆయనపై పడింది.తహసీల్దారు.. ఎంపీడీవోలూ అంతే..గొల్లప్రోలు తహసీల్దారుగా పనిచేసిన సత్యనారాయణ జూన్ నెలాఖరుకు ఉద్యోగ విరమ ణ చేయగా అప్పటినుంచి పిఠాపురం తహసీల్దారు గోపాలకృష్ణ ఇక్కడ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. పిఠాపురం ఎంపీడీవో చినబాబు బదిలీకాగా గొల్లప్రోలు ఎంపీడీవో క్రి స్వ ప్న ను ఇన్‌చార్జిగా నియమించారు. కొత్తపల్లి డి ప్యూటీ ఎంపీడీవో సత్యకృష్ణారెడ్డికి ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కీలకమైన నాలుగు పదవుల్లో ఇన్‌చార్జిలే కొనసాగుతుండడంతో ఆ ప్రభావం పాలనపై పడింది.ఎంఎస్‌వోలదీ అదే పరిస్థితి..చౌకధరల దుకాణాల నిర్వహణ పర్యవేక్షించే పిఠాపురం ఎంఎస్‌వో శ్రీనివాస్ పాడా కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తుండ గా పెద్దాపురం ఎంఎస్‌వో భారతికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. గొల్లప్రోలు ఎంఈ వో-1 వెంకటేశ్వరరావుకు కాకినాడడివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వ ర్తిస్తున్నారు. పిఠాపురం ఎంఈవో-1 ఇన్‌చార్జిగా బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్లస్ హెచ్‌ఎం శ్యాంబాబు, చేబ్రోలు సెరికల్చర్ ఆఫీసర్ ఇన్‌చార్జిగా ఏఎస్‌వో సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. పిఠాపురంలో ఇరిగేషన్ ఏఈ పోస్టు ఒకటి ఖాళీగా ఉంది.వైద్యులదీ అంతే..గొల్లప్రోలు మండలం చేబ్రోలు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఇద్దరు వైద్యాధికారులను బదిలీ చేశారు. ఏజెన్సీ నుంచి ఇద్దరిని నియమించినా వారు ఇంకా విధుల్లో చేరలేదు. దీనితో రెండు న్నర నెలలుగా వైద్యులు లేని పరిస్థితి ఉంది. ఇతర ప్రాంతాలనుంచి ఒక వైద్యుడిని పంపి సేవలందేలా చూస్తున్నారు. గొల్లప్రోలు రూర ల్ పీహెచ్‌సీలో ఒక వైద్యురాలే పనిచేస్తున్నా రు. ఇక్కడ మరో పోస్టు ఖాళీగా ఉంది. పిఠాపురం సీహెచ్‌సీలో వైద్యులు ఉన్నా అదనంగా స్టాఫ్‌నర్సులను నియమించాల్సిన అవసరం ఉంది. పిఠాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఒక ఎస్‌ఐ మాత్రమే ఉన్నారు. అదనపు ఎస్‌ఐ, ట్రాఫిక్ ఎస్‌ఐ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. గొల్లప్రోలు, పిఠాపురం టౌన్, రూరల్, కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగాఉండడంతో వారిపైనే భారంపడుతోంది.కీలక పోస్టులు ఖాళీ పిఠాపురం పురపాలక సంఘంలో కీలకమైన పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అ త్యంత ప్రధానమైన పట్టణ ప్రణాళిక విభాగంలో టీపీవో మాత్రమే ఉన్నారు. రెండు టీపీఎస్, రెండు టీపీబీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పట్టణంలో అక్రమ కట్టడాలను నిరోధించలేని పరిస్థితి ఉంది.

### అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలకు తావు లేకుండా

## ప్రశాంతంగా గణేష్ వేడుకలు నిర్వహించుకోండి



**అనంతపురం ఆగస్టు 21 నవభూమి బ్యూరో:** గణేష్ మంటపాల నిర్వాహకులకు మార్గదర్శకాలు - 2025 గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చేయవలసినవి 1 .అనుమతులు %డ% చట్టపరమైన చర్యలు జిల్లాలో వినాయక ఉత్సవాల అనుమతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన %స్తుఅవంప్ట్రబ్యిజ.అవ్% అనే వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలి. అనుమతి పత్రంలో సూచించిన నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మంటపం ఏర్పాటు చేస్తే, స్థల యజమాని నుండి రాతపూర్వక అనుమతి తప్పనిసరి. మంటపం ఏర్పాటు చేసే ప్రదేశానికి సంబంధించిన అనుమతి పత్రాల ప్రతులు మంటపంలో అందుబాటులో ఉంచాలి.పర్యావరణ పరిరక్షణ కోసం ఇలా చేయండి పర్యావరణ కాలుష్యం జరగకుండా మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (%భాశీ%) విగ్రహాలను వాడరాదు. మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్సవాలు ముగిసిన తరువాత విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం గుర్తించిన నిమజ్జన ఘాట్లను మాత్రమే ఉపయోగించాలి.ప్రతీ మంటపం వద్ద ఇలా భద్రతా చర్యలు ప్రతి మంటపం వద్ద సీ సి కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్‌లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ఉత్సవాల సమయంలో ప్రతి మంటపంలో కనీసం 5 నుండి 10 మంది వాలంటీర్లు విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేయాలి. ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి.శాంతి సామరస్య వాతావరణమే లక్ష్యంగా వేడుకలు :పోలీస్ శాఖ సూచించిన మార్గదర్శకాలను గౌరవంగా పాటించాలి. ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలి.ఇతర మతస్థుల భావాలను దెబ్బతీయకుండా సోదరభావంతో, పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలి. శాంతి భద్రతను కాపాడటానికి పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలి.ఉత్సవ కమిటీ నిర్వాహకుల బాధ్యత పోలీసులతో సమన్వయం ఎటువంటి అపశృతి, వివాదం, చట్టవిరుద్ధ కార్యకలాపం జరిగినా దానికి పూర్తిగా ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. ప్రతి మంటప నిర్వాహకులు పోలీసు శాఖతో నిరంతర సమన్వయం కొనసాగించాలి. విగ్రహం నిమజ్జనం చేసే సమయం, రూట్, నిమజ్జనం చేసే ప్రదేశం తప్పనిసరిగా పోలీసు వారికి తెలియజేయాలి.ఇవి చేయకండి 1 . శబ్ద కాలుష్యం ఇబ్బందులు అధిక శబ్దం కలిగించే డి జే సౌండ్ సిస్టమ్స్, డ్రమ్స్, మైకులు వాడరాదు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధం. మంటపాల దగ్గర రాత్రివేళల్లో లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదు. రోడ్లను ఆక్రమించి మంటపాలు ఏర్పాటు చేయరాదు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఊరేగింపులు నిర్వహించరాదు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలి.వివాదాస్పద చర్యలకు దూరంగా ఉండండి :వివాదాస్పద స్థలాలు, మతపరమైన లేదా రాజకీయ ఉద్రిక్తత ఉన్న ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు. ఇతరులను రెచ్చగొట్టేలా ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేయరాదు. విభజన, ద్వేషం, అసభ్యత కలిగించే ఏ కార్యక్రమాలు కూడా నిర్వహించరాదు. పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఊరేగింపులు నిర్వహించరాదు. డి కె బాణసంచా, మద్యం సేవనాలు, జూదం, అసాంఘిక చర్యలు ఉత్సవ మండపాల వద్ద జరగకూడదు.విజ్ఞప్తి :గణేష్ ఉత్సవాల ప్రక్రియ యావత్తు భక్తి వాతావరణంలో, శాంతి సామరస్యంతో జరగాలి. ప్రతి మంటప నిర్వాహకుడు పోలీసు శాఖతో సహకరించి, చట్టపరమైన నియమాలు పాటిస్తూ, పర్యావరణ పరిరక్షణతో కూడిన, పరిశుభ్రమైన ఉత్సవాలను నిర్వహించాలి.

## జిందాల్‌కు జై!



**కాకినాడ-నవభూమి:** కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పం చాయతీలు కలిపి 11 వరకు ఉన్నాయి. వీటి పరిధి లో రోజూ భారీగా చెత్త పోగవుతోంది. నిత్యం ఈ చెత్తంతా మున్సిపల్ సిబ్బంది నగరాలు, పట్టణాల కు దూరంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నా రు. ఇందుకోసం వందలకొద్దీ వాహనాలు, ఉద్యోగు లు అవసరమవుతున్నారు. ఇలా ఏళ్ల తరబడి పోగ వుతున్న చెత్తతో ఆయా ప్రాంతాల డంపింగ్ యా ర్డులు కొండలను తలపిస్తున్నాయి. వీటికి నిప్పంటిస్తుండడంతో తీవ్ర వాయుకాలుష్యం వెలువడు తోంది. అటు తీవ్రమైన దుర్వాసనతో జనం ఇబ్బం దులు పడుతున్నారు. దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు సైతం తలెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వీటన్నింటికి విరుగుడుగా ఈ చెత్తనంతటిని మం డించి విద్యుదుత్పత్తి చేపట్టేలా ప్రాజెక్టుకు రూప కల్పన చేసింది. అందులో భాగంగా చెత్త నుంచి విద్యుత తయారీ ప్రాజెక్టును రూ.370 కోట్లతో పట్టాలెక్కించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 11 మున్సిపాల్టీల తోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మరో 11 కార్పొరేషన్లు, మున్సిపాల్టీలను కలిపి కాకినాడ- రాజమహేంద్రవరం క్లస్టర్‌గా ప్రభుత్వం ప్రతిపా దించింది. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమతో కలి పి రోజుకు 950 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్న ట్టు లెక్కలు కట్టింది. ఇందులో అత్యధికంగా ఉమ్మడి తూర్పు పరిధిలోని కాకినాడ కార్పొరేషనలో రోజుకు 144 టన్నులు, రాజమహేంద్రవరం కార్పొ రేషన 160, పిఠాపురం 26, పెద్దాపురం 25, సామ ర్లకోట 23, రామచంద్రపురం 23, మండపేట 26, ముమ్మిడివరం 11, అమలాపురం మున్సిపాల్టీ పరి ధిలో 30 టన్నుల చొప్పున చెత్త రోజువారీ వస్తోం ది. ఈ చెత్తంతటిని ఒకచోటకు చేర్చి దీనితో విద్యు దుత్పత్తి చేయడానికి అధికారులు అంచనా వేయ గా, రోజుకు 12మెగావాట్ల వరకు విద్యుతను ఉత్ప త్తి చేయవచ్చని తేల్చారు. 12మెగావాట్ల విద్యుత ఉత్పత్తి ప్లాంట్‌కు రూ.370 కోట్ల వరకు ఖర్చవు తుండగా, ఒక్క పైసా కూడా ప్రభుత్వం పెట్టుబడి పెట్టకుండా ప్రైవేటు కంపెనీయే భరించేలా ప్రభు త్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం చెత్త నుం చి విద్యుత ఉత్పత్తి చేసే కంపెనీయే ఈ మొత్తం భరించేలా టెండర్లు పిలిచింది. ఎంపికైన సంస్థ ఈ మొత్తం భరిస్తే ప్రభుత్వం తరపున చెత్త ఇవ్వడం, ఉత్పత్తయిన విద్యుతను 25ఏళ్లపాటు సదరు కం పెనీయే సొంతంగా విక్రయించుకునే వెసులుబాటు కల్పించింది. ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి ఏమాత్రం భారం లేకుండా రెండు కార్పొరేషన్లు, తొమ్మిది మున్సిపాల్టీల్లో చెత్తంతా బయటకు వెళ్లిపో నుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్టుకు పిలిచిన టెండర్లలో పలు కంపెనీలు పోటీపడగా, ప్రముఖ జిందాల్ కంపెనీ వర్కు ఆర్డరు సొంతం చేసుకుం ది. దీంతో ప్రభుత్వం ఈ సంస్థతో ఇటీవల ఒప్పం దం ఖరారు చేసుకుంది. ప్రాజెక్టుకు కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు కావలసి ఉండడంతో దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే జిందాల్ గుంటూ రులో చెత్త నుంచి విద్యుత తయారుచేస్తోంది.అన్నీ చూసి.. రామేశంమెట్ట ఓకే చేసి..ఈ ప్రాజెక్టుకు అనువైన ప్రదేశం కోసం పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు తొలుత అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులో 12, బలభద్ర పురంలో 20ఎకరాలు ఎంపిక చేశారు. 12 ఎకరాల్లో విద్యుత్‌ప్లాంట్, 20ఎకరాల్లో తెచ్చిన చెత్త, ఫ్లైయాష్ పోగుచేసేలా ప్రతిపాదించారు. తద్వారా చెత్త నుం చి తయారయ్యే విద్యుతను గ్రిడ్‌కు అనుసంధానిం చేలా విద్యుత లైన ఉండడంతో ప్రాజెక్టు ఖరారు చేశారు. తీరా దీనిపై స్థానిక ప్రజలు, అటు అన పర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో ప్రత్యామ్నాయంగా కాకినాడ జిల్లాలో కాకినాడ సిటీ, పిఠాపురం చెందు ర్తితోపాటు మరో ఏడుచోట్ల అధికారులు పరిశీలిం చారు. పెద్దాపురం రామేశంమెట్ట అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రాంతం జనావాసాలకు దూరంగా ఉండడం, పైగా ఈ ప్రాంతం ఏడీబీ రహదారిని అనుకుని ఉండడంతో చెత్త వాహనాల రాకపోకలకు అనువుగా ఉంటుందని నిర్ణయానికి వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే రాజప్ప సైతం ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు సుముఖంగా ఉండడంతో ఎట్టకేలకు రామేశంమెట్టను ఖరారు చేశారు. జిందాల్ సంస్థ సైతం ఇక్కడ ప్రాజెక్టుకు అనుకూలత ఉండడంతో 35 ఎకరాలు కోరింది. దీం తో కొన్ని రోజుల కింద ఆ కంపెనీకి 16 ఎకరాల ప్రభుత్వ భూములు అప్పగించారు. మరో 19 ఎక రాలు చెత్తనిల్వ, ఫ్లైయాష్ నిల్వకు అవసరం ఉండ డంతో సమీపంలో ఉన్న డీపట్టా భూములు గుర్తిం చారు. రైతులకు ఎకరాకు రూ.19 లక్షల వరకు ఇచ్చేలా చర్యలు జరుపుతున్నారు. తొలివిడత ప్రా జెక్టు పూర్తయ్యాక మలివిడత ఈ ప్రాజెక్టుపై జిం దాల్ మరో రూ.900 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

### పింఛన్ల తొలగింపుపై

## సెల్ టవర్ ఎక్కిన దివ్యాంగుడు రామయ్య









**బాపట్ల - నవభూమి :** రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్లు తొలగింపునకు నిరసిస్తూ జిల్లా వైసిపి దివ్యంగుల విభాగం అధ్యక్షుడు రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం నాయకుడు చల్లా రామయ్య గురువారం తెల్లవారుజామున బాపట్ల తాసిల్దార్ కార్యాలయం ఎదురు సెల్ టవర్ ను ఎక్కి మధ్యాహ్నం వరకు అక్కడే కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రామయ్య సెల్ టవర్ పైనుంచి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 35 వేల పైచిలుకు వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలని, అదేవిధంగా జిల్లాలో 3829 దివ్యాంగుల పెన్షన్లను తిరిగి పునర్దించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చేంతవరకు టవర్ దిగేది లేదని రామయ్య టవర్ పైనే భీష్మించుకుని కూర్చున్నాడు .పింఛన్లు తొలగించిన కొందరు వికలాంగులు అక్కడకు చేరుకుని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అదే క్రమంలో 15 ఏళ్ళ బాలుడికి నూటికి నూరు శాతం కాళ్లు చొచ్చుబడిపోయిన వికలాంగుడికి పెన్షన్ తొలగించడం పట్ల వికలాంగుల్లో ఆగ్రహం వ్యక్తం అయింది.పూర్తిస్తాయిలో వైకల్యం ఉన్న బాలుడికి పెంఛను రద్దు చేయడం ఏమిటని ప్రజా సంఘాల నాయకుడు కే శరత్ తో పాటు పలువురు వికలాంగులు అధికారులను నిలదీశారు. మండుతున్న ఎండలో వికలాంగు బాలుని రోడ్డుమీద పడుకోబెట్టి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు ఆ బాలుడిని బలవంతంగా అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. దీన్ని ప్రతిఘటించి వికలాంగుల పెన్షన్ తొలగించిన వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెల్ టవర్ వద్ద నినాదాలు చేస్తున్న శరత్ ను అరెస్టు చేసి బలవంతంగా పోలీసులు తమ వాహనంలో ఎక్కించుకొని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన వికలాంగులు పోలీసులు వైఖరికి నిరసిస్తూ పెద్ద ఎత్తున పోలీసు వ్యతిరేక నినాదాలు చేశారు. శరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు వ్యక్తిగత పూచీకత్తు పై విడిచిపెట్టారు. చల్లరామయ్యకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సెల్ టవర్ వద్ద నుంచి వైసిపి నాయకులను పోలీసులకు ఎదురు తిరిగిన నలుగురిని బలవంతంగా లాక్కెళ్ళి పోలీస్ స్టేషన్ల కు తరలించారు. దీంతో సమాచారం అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి మేరుగ నాగార్జున నిరసన జరుగుతున్న ప్రదేశానికి చేరుకున్నారు.జిల్లా కలెక్టర్ వస్తేనే సెల్ టవర్ దిగుతానని కూర్చున్న చల్లారామయ్యను సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేద్దాం దిగి రమ్మని కోరారు. ఎట్టకేలకు రామయ్య సెల్ టవర్ దిగారు. సెల్ టవర్ దిగిన వెంటనే చల్లారామయ్యను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. దీంతో కొంతసేపు మెరుగ నాగార్జునకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది.ఎట్టకేలకు దివ్యాంగుల పెన్షన్లు తొలగింపు పై అర్జీని మెరుగు నాగార్జునతో కలిసి చల్లా రామయ్య ఆర్డీవో గ్లోరియాకు అందజేశారు. వికలాంగుల నాయకులతో చర్చలు జరిపిన వారిలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, వికలాంగుల సంక్షేమ శాఖ పిడి ఉన్నారు. అనంతరం రామయ్యను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు చల్లారామయ్య పై కేసు నమోదు చేసినట్లు సీఐ రాంబాబు తెలిపారు. అంతముందు శాంతి భద్రతను విఘాతం కలిగిస్తున్నారన్న కారణంతో పలువురు వైసిపి నాయకులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ ఎస్సై లు విజయ్ కుమార్, చంద్రావతి, పోలీసు సిబ్బంది డిఎస్పి ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. చల్లారామయ్యకు సంఘీభావం తెలిపిన వారిలో వైసిపి నాయకులు చేజర్ల నారాయణరెడ్డి,కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్ బాబు, మల్యాద్రి పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

### మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణకు

# సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా చర్యలు

**అనంతపురము, ఆగస్ట్ 21నవభూమి బ్యూరో:** ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణ పార్ట్ 2 ఆర్డర్ అంశాలపై సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా వేగవంతమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు. ఈ మేరకు మద్రాస్ రెజిమెంట్ లో పని చేసి రిటైర్ అయిన మాజీ సైనికులు, యుద్ధవీరుల వీర నారీల సమస్యల పరిష్కారం కోసం మద్రాస్ రెజిమెంట్ (వెల్లింగ్టన్) ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులు గురువారం నాడు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వీర నారీల సమస్యలపై తాము జిల్లా సైనిక్ బోర్డు నుంచి ఆర్మీ రికార్డ్ ఆఫీసులకు పంపుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆర్మీ అధికారులను కోరారు. ఈ అంశంపై మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు ఆర్మీ అధికారులు మంచి చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నారని, గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో అవగాహన పరిష్కార సమావేశం నిర్వహించడం పట్ల జిల్లా సైనిక సంక్షేమ అధికారి అభినందించారు. నార్పల కు చెందిన గాండ్ల లీలావతి భర్త వరికుంట్ల వెంకట సుబ్బయ్య గత డిసెంబర్ లో జమ్ము కాశ్మీర్ లోని మన దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరులయ్యారని, సదరు అమర జవాన్ కు సంబంధించి మద్రాస్ రెజిమెంట్ మరియు ఆర్. ఆర్. రెజిమెంట్ల నుండి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డ్ లు ఇంకా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపలేదని, ఈ అంశంపై ఇదివరకే మూడు లేఖలు వ్రాశామని, త్వరగా పంపాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప మరియు వీర జవాన్ వరికుంట్ల వెంకట సుబ్బయ్య భార్య వీర నారి గాండ్ల లీలావతి మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులకు విజ్ఞప్తి చేయగా, సదరు అమర జవాన్ రికార్డులను ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కు పంపామని త్వరలో వస్తాయని మద్రాస్ రెజిమెంట్ రికార్డు ఆఫీసు నుండి వచ్చిన సుబేదార్ దొడ్ల రమేష్ , హవల్దార్ క్లర్క్ అనీష్ లు వివరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన గోరంట్ల కల్లి తండా అగ్నివీర్ మూడ్ మురళి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యాభై లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలాన్ని మురళి నాయక్ తల్లితండ్రులకు ఇటీవల బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు దాదాపు 14 లక్షలతో మురళి నాయక్ సమాధిని నిర్మించారని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంజూరు చేసిన రూ. 16 లక్షలతో మురళి నాయక్ సమాధి వరకు సిసి రోడ్డును కూడా నిర్మించారని తిమ్మప్ప తెలిపారు. అలాగే, మాజీ సైనికుల భూముల సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ లు చాలా సానుకూలంగా స్పందించి ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని, పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో స్పర్శ్ ఉచిత కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. అదేవిధంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు మాజీ సైనికులు, వీర నారీల కోసం ఇటీవల నూతనంగా ప్రారంభించిన వీర నారీ పరివార్ సహాయతా యోజన పథకం కింద స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురము జిల్లా మాజీ సైనికులు, వీర్ నారీలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆగస్టు 15 న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ ఈ. భీమరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సివిల్ జడ్జి శ్రీ ఎన్. రాజశేఖర్ లు ప్రారంభించారని, ప్రతి వర్కింగ్ శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలను అడ్వకేట్ శశికళ, పేరా లీగల్ శంకర్ ద్వారా అందిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కోరారు. అనంతరం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్ లాల్, మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు నుండి వచ్చిన ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్ల రమేష్, హవల్దార్ క్లర్క్ అనీష్, హవల్దార్ ప్రతాప్ రెడ్డి లు మద్రాస్ రెజిమెంట్ కు సంబంధించి వచ్చిన 13 మంది మాజీ సైనికులు, 7 మంది వీర నారీలకు సంబంధించిన అర్జీలను తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించడం పట్ల మాజీ సైనికులు, వీర నారీలు హర్షం వ్యక్తంచేశారు.

